తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# మాదకద్రవ్యాల రహిత తిరుపతి

## మత్తు పదార్థ రహిత భారత్ కోసం భారీ ర్యాలీ




తిరుపతి విద్య ఆగస్టు 31,ప్రభాతవార్త:
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ బ్యూరో, తిరుపతి పోలీస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థ రహిత భారత్,డ్రగ్స్ ఫ్రీ ఇండియా,నషా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన కలిగించే ర్యాలీని శనివారం వర్సిటీ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు,తిరుపతి జిల్లా ఎశ్పి సుబ్బరాయుడు ఐసిఎస్ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు జుండా ఉపి ప్రారంభించారు.యస్వీయూ పరిపాలన భవనం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 2500 మంది పాల్గొని దిగ్విజయం చేశారు.ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ యువత మత్తుపదార్థాల వ్యామోహంలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ యువత విద్యార్థులు మత్తు పదార్థాలు,గంజాయి,మాదకద్రవ్యాలు వంటి వాటిపట్ల యువత,విద్యార్థులు దూరంగా ఉండాలని,లేనిపక్షంలో వారి భవిష్యత్తు నాశనంతో పాటు,అవి వాడడం వల్ల చట్టాల ప్రకారం తీవ్రమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు,ధూమపాన మద్యపాన తదితర దుర్వ్యసనాలకు బానిసలైన వాళ్ళు శారీరకంగానే కాకుండా మానసికంగా దౌర్బల్యమైన జీవితానికి దిగజారుతారని విద్యార్థినీ విద్యార్థులకూ హితబోధ చేశారు. యస్వీయూ యన్ యస్ యస్ కో ఆర్డినేటర్ ఆచార్య దామోదరం,కార్యనిర్వహక కార్యదర్శి అండ్ ఎన్ ఎస్ ఎస్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ,ప్రిన్సిపాల్స్,డీన్లు,బోధన,బోధనేతర సిబ్బంది వర్సిటీ,అనుబంధ కళాశాలల అధ్యాపకులు,అకాడిమక్ కన్సల్టెంట్లు,నగర పోలీస్ ఉన్నాతాధి కారులు పాల్గొన్నారు.

# 14న జాతీయ లోక్ అదాలత్

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీమారావు



చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:
సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు సెప్టెంబర్ 14వ తేదీ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీమారావు పేర్కొన్నారు, జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్‌లో శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సెప్టెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై విలేకరుల సమావేశం నిర్వహించారు. బీమారావు మాట్లాడుతూ కేంద్ర న్యాయసేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 14న జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు, మోటర్ వాహనాల కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, ఇపి, డివిసిఎంసి, బ్యాంకుకేసులు పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# అభివృద్ధి నిర్దేశకులు యువ ఐఎఎస్ అధికారులు



చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ , కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి

కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త
సిఎం చంద్రబాబునాయుడు సొంత జిల్లా అయిన చిత్తూరు జిల్లాలో అభివృద్ధి పరుగులు తీయించేందుకు యువ ఐ.ఎ.ఎస్. అధికారులను ప్రభుత్వం నియమించింది. జిల్లాలో ప్రస్తుతం ముగ్గురు యువ ఐఎఎస్ అధికారులు కొలువుతీరారు. సిఎం చంద్రబాబునాయుడు సూచనలతో ఇప్పటికే ఐఎఎస్ అధికారులతో పాటు పలు కీలక శాఖల్లో యువ అధికారులను ప్రభుత్వ ఉన్నతాధికారులు నియమిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో జిల్లాను అభివృద్ధి బాట పట్టించడంలో యువ ఐ.ఎ.ఎస్. అధికారులు కీలకంగా మారనున్నారు. జిల్లాకు వచ్చిన యువకులైన, ఉత్సాహవంతులైన ఆ ముగ్గురు ఐఎఎస్ అధికారులు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి.

**జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ :** జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ 2014 ఐఎఎస్ బ్యాచ్‌కు ఆంధ్రాకేడర్ అధికారి. తొలుత అనంతపురంలో ట్రైనీ కలెక్టర్‌గా పనిచేసిన అనంతరం నరసాపురం సబ్ కలెక్టర్‌గా, అల్లూరి సీతారామరాజు, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఈ ఏడాది జూన్ నెలలో చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేట్టారు. బాధ్యతలు చేపట్టిన నాటినుంచే కలెక్టర్ జిల్లా యంత్రాంగంపై పట్టుసాధించారు. జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అవగాహనకు వచ్చారు. తరచూ నియోజకవర్గాల్లో తనిఖీలు చేస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్త ం చేస్తున్నారు. జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ జిల్లాలో తనదైన శైలిలో ముందుకుసాగుతున్నారు.సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు.

**కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ :** కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వికాస్ మర్మత్ 2019 ఐఎఎస్ బ్యాచ్ ఆంధ్రాకేడర్ అధికారి. ఈయన కడప జిల్లాలో తొలుత అసిస్టెంట్ కలెక్టర్‌గా అనంతరం టెక్కలి సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. అనంతరం వార్డు, గ్రామ సచివాలయాల జాయింట్ డైరెక్టర్‌గా, నెల్లూరు నగర పాలక కమీషనరుగా పనిచేశారు. అనంతరం గత జూలై నెలలో కడ పి.డి.గా నియమితులయ్యారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కుప్పంలో ప్రజాసమస్యలపై దృష్టి సారించారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపడుతున్నారు. ఈఅర్జీలు నేరుగా సిఎంఓ కార్యాలయాలకు పంపి వాటి పరిష్కారమార్గాలను చూపుతున్నారు. నియోజకవర్గంలో ఉన్న అధికార యంత్రాంగాన్ని గాడిన పెడుతున్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం సమగ్ర అభివృద్ధి ప్రణాళిక విజన్ 2029ను జిల్లా కలెక్టర్ సహకారంతో పూర్తి చేయించారు. కుప్పంలో యువ ఐఎఎస్ అధికారి తనదైన శైలిలో ముందుకుసాగుతున్నారు.

**జాయింట్ కలెక్టర్ విద్యాధరి :** చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.విద్యాధరి 2021 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఆంధ్రా కేడర్ అధికారిణి. ఈమె స్వగ్రామం అన్నమయ్య జిల్లా నందలూరు పట్టణం. గతంలో 2022-23లో నెల్లూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా ఈమె విధులు నిర్వహించారు. ప్రస్తుతం చిత్తూరు జెసిగా నియమితులైన విద్యాధరి తెలుగు సబ్జెక్టును సివిల్స్‌లో ఆప్షనల్‌గా ఎంచుకుని తెలుగుభాషపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. నెల్లూరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేసే సమయంలో తనదైన శైలిలో పరిపాలన పరంగా ఉత్సాహంగా విధులు నిర్వహించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు తగినట్లుగా జిల్లాలో ముగ్గురు యువ, ఉత్సాహవంతులైన ఐ.ఎ.ఎస్. అధికారులను ప్రభుత్వం నియమించి వీరిద్వారా జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పరుగులు పెట్టించాలని నిర్ణయం తీసుకుంది. ఈ ముగ్గురు యువ ఐఎఎస్ అధికారుల నేతృత్వంలో అటు చిత్తూరు జిల్లా, ఇటు కుప్పం ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## కాణిపాకం ఆలయ ఈఓగా

# గురుప్రసాద్ బాధ్యతల స్వీకరణ




కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త:
కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా గురుప్రసాద్ శనివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయశాఖ కర్నూలు డిప్యూటీ కమీషనర్ గురుప్రసాద్‌ను ఆలయ రెగ్యులర్ ఈఓగా నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో రాత్రి ఆలయ ఈఓ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈఓగా నియమితులైన గురుప్రసాద్ ముందుగా స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన కాణిపాకం చేరుకుని ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ఈఓ కార్యాలయంలో నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ సర్వతోముఖాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, ధనుంజయ సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, బాలరంగస్వామి, మల్లిఖార్జున, స్థానాచార్యులు పణిస్వామి,, వేదపండితులు పాల్గొన్నారు.

# వైసిపి మహిళా కౌన్సిలర్‌పై వాటర్ బాటిల్‌తో దాడి

## అరుపులు కేకలు మధ్య సాగిన కౌన్సిల్ సమావేశం



వెంకటగిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త
మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గందరగోళం మధ్య జరిగింది. కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐదవ వార్డు కౌన్సిలర్ నారిశేఖర్, 19వ వార్డు కౌన్సిలర్ వహీదాల మధ్య మొదట మాటల యుద్ధం జరిగింది. ఐదవ వార్డు కౌన్సిలర్ నారిశేఖర్ తనను వాటర్ బాటిల్‌తో కొట్టారని వయిదా కన్నీటి పర్వతం అయ్యారు. తనకు న్యాయం చేయాలని చైర్పర్సన్ భానుప్రియ చాంబర్ వద్ద బైఠాయించారు. తనను వాటర్ బాటిల్‌తో కొట్టి అవమానపరిచారని ఆవేదన చెందారు. తనను కౌన్సిలర్ వహీదా అవమానకరంగా తిట్టారని శేఖర్ ఆరోపించారు. కొంతసేపు ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, చైర్‌పర్సన్ నక్క భానుప్రియ జోక్యం చేసుకుని ఇరువురి మధ్య సయోధ్య కుదిరించారు. వహీదాకు నారిశేఖర్ క్షమాపణ చెప్పడంతో ఆమె ఆందోళన విరమించారు. చైర్ పర్సన్ నక్క భానుప్రియ బావ నక్క వెంకటేశ్వర రావు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పెత్తనాలు చేస్తూ కౌన్సిలర్లను చిన్నచూపు చూస్తున్నారని వైస్ చైర్మన్ బాలయ్య, 14వ వార్డు కౌన్సిలర్ శంకరయ్యలో ఆరోపించారు. చైర్ పర్సన్ చాంబర్‌లోకి వచ్చి ఆయన కూర్చుని పెత్తనం చేయడం ఏందని వారు మండిపడ్డారు. మున్సిపాలిటీకి పట్టిన చైర్‌పర్సన్ భవాని, కౌన్సిలర్ శంకరయ్య మండిపడ్డారు. కౌన్సిలర్లు అందరికీ తగు గౌరవం ఇస్తామని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. ఐదు కోట్ల రూపాయిల పనులకు మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఉమామహేశ్వరి, కమిషనర్ అబ్దుల్ నజీర్, కౌన్సిలర్లు సుబ్బారావు, దొంతు శారద, విజయలక్ష్మి, సుబ్బారావు, గోపాల కృష్ణ, ఢిల్లీబాబులు పాల్గొన్నారు.

## పాకాల రైల్వే స్టేషన్‌ను సందర్శించిన

# గుంతకల్ డివిజన్ రైల్వే డిఆర్ఎం



పాకాల, ఆగస్టు 31, ప్రభాతవార్త
పాకాల మండలం పాకాల రైల్వే స్టేషన్‌ను గుంతకల్ డివిజన్ రైల్వే డిఆర్ఎం ఎం. విజయ్ కుమార్ శనివారం సందర్శించారు. ప్రధానంగా నూతన భవన నిర్మాణ నమూనా పరిశీలించారు. స్టేషన్‌లో నీటి సమస్య ఉందని, త్వరలోనే పరిష్కారం చేస్తామని అన్నారు. పాకాల రైల్వే స్టేషన్ పరిధిలో 270 ఎకరాల విస్తీర్ణంలో రైల్వే భూమి ఉన్నందున మరింత అభివృద్ధి దిశగా కృషి చేస్తూ పాకాలను మోడ్రన్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దామని అన్నారు. కాట్పాడి - పాకాల మీదుగా తిరుపతి రైల్వే స్టేషన్ వరకు డబుల్ రైల్వే ట్రాక్ పనులు త్వరలోనే ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పాకాల మీదుగా వెళ్లేటట్టు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పాకాల ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ దగ్గర పై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు దాదాపు 13 రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చి వీటిపై మీరు దృష్టి సారించాలని నారా యువదశక్తి ప్రెసిడెంట్ మచ్చా దొరస్వామి నాయుడు కోరగా డిఆర్ఎం పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు స్థానిక రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత కల్గిన యువతకు

# జాబ్‌మేళా ద్వారా ఉద్యోగం

### జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:
అర్హత వున్న యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను సాధించుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్, సీడప్, డిఆర్‌డిఎ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాబ్‌మేళా గోడపత్రికలను శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ విద్యాధరిలు ఆవిష్కరించారు. ఈ సందర్భగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ 3వ తేదీ మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఐటిఐ, పలమనేరు ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారన్నారు. పంచాయతీ, వార్డు సచివాలయాల పరిధిలో నిరుద్యోగులుగా వున్న వారిని గుర్తించి ఈ జాబ్ మేళా విషయంను వారికి సమాచారం అందించాలన్నారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10 కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, కనీస విద్యార్హత టెన్త్ నుండి డిగ్రీ ఫెయిల్, పాస్ అయిన 18-35 సంవత్సరాల మధ్య వయస్సు కల్గిన యువతీ యువకులు హాజరు కావచ్చునన్నారు. జాబ్ మేళా వివరాలకు చిత్తూరుకు సంబంధించి 91609 40479, 99635 61755, పలమనేరుకు సంబంధించి 84658 30771, 76720 96930 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారి పద్మజ, అదనపు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.ఏకాంబరం, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి చైతన్య, డిఆర్‌డిఎ ఎపిఓ సెల్వరాజన్‌లు పాల్గొన్నారు.

## పంట పొలాలపై

# ఏనుగుల దాడులు



సదుం, ఆగస్టు31ప్రబాతవార్త
మండల పరిదిలో శుక్రవారం రాత్రి ఏనుగుల దాడులు కొనసాగాయి. గతంలో ఎంతో మంది పంటలను నాశనం చేసిన ఏనుగుల గుంపు ఈమధ్య కాలంలో పులిచెర్ల, ఐరాల, పెద్దపంజాణి మండలాల వైపు వెళ్లిపోయాయి. అక్కడ పంటలను నాశనం చేస్తుండేవి. హమ్మయ్య ఈ పక్క ఏనుగులు రావులే అనుకుని పలువురు రైతులు ఈ మధ్య టమోటా, అనప, మినుము వంటి పంటలు వేశారు. అయితే శనివారం ఉదయం వెళ్లి చూసిన రైతులకు గుండెలు గుభేల్ అన్నాయి. కారణం ఆపంటలలో ఏనుగులు తిరిగి తొక్కి వేశాయి. జోగివారిపల్లె, మార్తువారిపల్లెలకు చెందిన ప్రకాష్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జేబీటీ మదన్‌లకు చెందిన టమోటా, మినుము, అనప పంటలను తొక్కి వేశాయి.




## శనీశ్వరునికి విశేషాభిషాకాలు

# అభయవెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు



శ్రీకాళహస్తి,ఆగస్టు 31 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి విశేష పూజలు,అభిషేకాలు జరిపించారు. వేదపండితులు, అర్చకుల్తు షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహు కేతు దోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.ఆలయ ఇఓ ఎన్‌వియస్ఎన్ మూర్తి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ లోకేష్‌రెడ్డి,టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పించుటకు కృషి చేసారు.

## నేడు యూపిఎస్సి నేషనల్ డిఫెన్స్ అకాడెమి, నావల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్

### తిరుపతి జిల్లాలో 3 కేంద్రాలు
### హాజరుకానున్న 821 మంది అభ్యర్థులు
### జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్

# 2024 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 31, ప్రభాతవార్త
సెప్టెంబర్ 1వ తేదిన నిర్వహించనున్న యుపిఎస్సి కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్, నేషనల్ డిఫెన్స్ అకాడడమి, నావెల్ అకాడమి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని డిఆర్ఓ చాంబర్ నందు యూపిఎస్సి పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేది యుపిఎస్సి ఆధ్వర్యంలో జరగనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమి, నావెల్ అకాడమి 2024 పరీక్షలు గణితం పేపర్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటలకు వరకు మధ్యాహ్నం సెషన్ జనరల్ ఎబిలిటీ పేపర్ 2 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. అలాగే కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ 2 2024 పరీక్షలకు సంబంధించి ఇంగ్లీష్ పేపర్ ఉదయం 9 గంటలకు నుండి 11 గంటలకు వరకు ,జనరల్ నాలెడ్జ్ పేపర్ మధ్యాహ్నం 12 నుండి 2 గంటలకు వరకు ఉంటుందని, ఎలిమెంటరీ గణతం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు వరకు ఉంటుందని తెలిపారు. తిరుపతిలో మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నమని, ఈ పరీక్షలను ఉదయం మధ్యాహ్నం నిర్వహించనున్నారని, 821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు గదులు, త్రాగునీరు, లైటింగ్ తదితర వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ సెక్షన్ ఆఫీసర్ శశి భూషణ్, తిరుపతి ఆర్‌డిఓ నిశాంత్ రెడ్డి, సెట్విన్ సిఈవో మురళీకృష్ణ, ఏపిఎంఐపి సతీష్, డిఎంహెచ్ఓ డా. శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## శాంతిపురంలో 96.4శాతం మేర పెన్షన్ల పంపిణీ



**శాంతిపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త** మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు శనివారం 96.4శాతం మేర లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ ప్రేమ్‌రాజ్ కుమార్ తెలిపారు. మండలంలో 8187మందికి గాను పెన్షన్లు అందించాల్సి ఉండగా 294మంది బయటి ప్రాంతాల్లో ఉండడంతో వారికి సోమవారం పెన్షన్లు అందిస్తామన్నారు. కొందరులబ్దిదారులు ఆస్పత్రిలో ఉన్న నేపథ్యంలో వారికి ఆదివారం సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ నగదు పంపిణీ చేస్తామన్నారు.

## అతిథిఅధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

**వి.కోట, ఆగస్టు 31 ప్రభాతవార్త** స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో కెమిస్ట్రీ సబ్జెక్టు బోధనకు అతిథి అధ్యాపకులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. రసాయనశాస్త్రంలో ఎంఎస్సీ పూర్తి చేసియాభైశాతంమార్కులుసాధించినఅభ్యర్థులు సెప్టెంబర్ 3వతేది లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## జీవితాంతం ప్రజాసేవకే అంకితమౌతా



**పెద్దపంజాణి ఆగష్టు31 ప్రభాతవార్త :** తన జీవితాంతం ప్రజాసేవకే అంకితమౌతానని పలమనేరు ఎమ్మెల్యే నూతనకాల్వ అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చలమంగళం పంచాయతీలో ఎన్టీఆర్‌భరోసా పెన్షన్లపంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండునెలల లోపే రూ.2,22కోట్లతో 4.20కిలోమీటర్లమేరా రోడ్డుపనులను గ్రామస్థుల సౌకర్యార్థం ప్రారంభించి పూర్తిచేసినట్లు ఆయన పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇచ్చినమాట మేరకు 4వేలరూపాయల పెన్షన్‌పంపిణీ చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ముద్దేపల్లి,వడ్డూరు,సూలేరుగుట్ట గ్రామాల్లో పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డివారి భాస్కర్ రెడ్డి,మండల టిడిపి అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి చలపతి,లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తి నాయుడు,నేతలు సుధాకర్ రెడ్డి,రోజారెడ్డి, క్రిష్టారెడ్డి, నాగరాజు,ముబారక్‌తాజ్,మిట్టపల్లి శ్రీరాములు,మురహరిరెడ్డి,నాగిరెడ్డి,జయరాం రెడ్డి.బానుప్రతాప్ రెడి,వేణుగోపాల్ నాయుడు,బావాజాన్,అధిఖసంఖ్యలో అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## దేశ సమగ్రత అభివృద్ధి బిజెపితోనే సాధ్యం : కిసాన్‌మోర్చా కిరణ్

**చౌడేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త** దేశ సమగ్రత, అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జీ కిరణ్ అన్నారు. స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ, రాష్ట్ర బిజెపి కిసాన్‌మోర్చా సభ్యత్వ నమోదులో భాగంగా పుంగనూరు నియోజకవర్గానికి వచ్చామన్నారు. రాష్ట్రంలో బిజెపి భాగస్వామ్య కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తోందన్నారు. బిజెపి 10యేళ్ళ పాలనలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాష్ట్రం అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఇటీవల ఎక్కడా లేని విధంగా గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పనులు చేపట్టేందుకు గ్రామ సభలు నిర్వహించామన్నారు. కిసాన్‌మోర్చా బనానాసెల్ కో-కన్వీనర్ విజయ్‌శంకర్, మండల బిజెపి అధ్యక్షుడు కడియాలమనోహర్,కిసాన్‌మోర్చాజిల్లా ఐటిసెల్ ఉపాధ్యక్షుడు గందోడి ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు.

## చెరువులో ఆక్రమణలు తొలగించిన రెవిన్యూ అధికారులు

**చౌడేపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త** ఆక్రమణకు గురైన చెరువులో రెవిన్యూ అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. " చెరువును ఆక్రమిస్తున్నారు చర్యలు తీసుకోండి మహాప్రభో...!"అన్న శీర్షికన ఆగస్టు 27న వార్తలో కథనం ప్రచురితమైన విషయం విధితమే. స్పందించిన తహశీల్దార్ హనుమంత్ నాయక్ ఆధ్వర్యంలో ఆర్ఐ సుధాకర్‌నాయక్, రెవిన్యూ సిబ్బంది తరలి వెళ్ళారు. పరికిదొన పంచాయతీ చిన్నకంపల్లి దామరాకుల చెరువులో అక్రమంగా నిర్మించిన కట్టను జెసిబి సాయంతో తొలగించారు. చెరువులు, కుంటలు, పశుమేత భూములను ఆక్రమించరాదని రైతులకు తెలిపారు.

## గణపతి మృతి 'దేశం'కు తీరనిలోటు

### – ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు



**గుడిపాల, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మండలంలోని రామభద్రాపురం పంచాయతీ చుక్కావారిపల్లి గ్రామంకు చెందిన తెలుగుదేశం నాయకులు గణపతి(58) మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. చిత్తూరు గిరింపేటలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గణపతి మృతి చెందడంతో శనివారం ఆయన పార్థీవదేహంకు అంత్యక్రియలను స్వగ్రామం చుక్కావారిపల్లిలో నిర్వహించారు. గణపతి పార్థీవదేహానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, జిల్లా పార్టీ అధ్యకక్షులు సిఆర్ రాజన్, జిజెఎం ట్రస్ట్ ఛైర్మన్ గురజాల చెన్నకేశవులునాయుడులు అంత్యక్రియలకు హాజరై కుటుంబసభ్యులను ఓదార్చారు.

## కోడికూయకముందే వృద్ధుల చేతుల్లో పెన్షన్ సొమ్ము



**కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రతినెల అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కుప్పం మండలంలో శనివారం తెల్లారి కోడికూయక ముందే ఎంపిడిఓ సాయిలహరి నేతృత్వంలో పలువురు అధికారులు కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పెన్షన్లను పంపిణీ చేశారు. ఎంపిడిఓ సాయిలహరి ఉదయం ఐదుగంటలకే మల్లానూరు పంచాయతీకి చేరుకుని అక్కడ పెన్షన్ లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లను అందించారు. కుప్పం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు ఉదయం ఐదు గంటలనుంచే మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ ప్రారంభించారు. త్వరగా పెన్షన్ సొమ్ము అందించిన కమీషనరుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన గురుకులంకు ఆర్‌ఓఆర్ ప్లాంట్.. గ్రైండర్ వితరణ



**కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త** రామకుప్పంలోని గిరిజన గురుకుల పాఠశాలకు టిబిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున యాభైవేల విలువ చేసే ఆర్‌ఓఆర్ నీటిశుద్ధి ప్లాంట్, గ్రైండర్‌ను శనివారం కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ వితరణగా అందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డా॥మహేష్, సెంథిల్‌కుమార్, వరణ్, సెల్వం, డా॥ కృష్ణమూర్తి, చంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో ఆనందం నింపుతున్న సిఎం చంద్రబాబు

### – తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం



**కుప్పంరూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త** పేద,వృద్ధ, దివ్యాంగ, వితంతువులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సిఎం చంద్రబాబునాయుడు వారి కళ్లల్లో ఆనందం నింపుతున్నారని కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఊరినాయనపల్లిలో పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ఆదివారం సెలవు రోజు కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందించిన సిఎం చంద్రబాబుని అభినందించారు. ముఖ్యమంత్రి మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మహేంద్ర, పార్టీ అధ్యక్షుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్‌చే ముప్పైవేల ఆర్థికసాయం

**కుప్పంరూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త** మండలంలోని చెక్కునత్తం పంచాయతీ పెద్దబొగ్గుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన లలితమ్మ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. ఈమెకు చికిత్స నిమిత్తం సిఎం చంద్రబాబునాయుడు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరమ్మ ఆదేశాల మేరకు ట్రస్ట్ తరపున లలితమ్మకు తెదేపా నేతలు ముప్పై వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నేత రాజగోపాల్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## మల్లానూరులో ఉచిత వైద్య శిబిరం

**కుప్పంరూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త** మండలంలోని మల్లానూరులో శనివారం కుప్పం అమ్మ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సుమారు 320మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ప్రతినెలా నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వైద్యులు డా॥ కుమార్‌తేజ, డా॥ తిలక్ తెలిపారు.సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదువందల మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



**రామకుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త** కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. ఐదువందలమందికి డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. దేశం నేతలు మాట్లాడుతూ ఆదివారం కూడా ఈ శిబిరం జరుగుతుందన్నారు. అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లు, కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, పత్ర నారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు ఆంజనేయరెడ్డి, రామూర్తి, గంట్లప్పగౌడు, రామకృష్ణప్ప, పెరుమాళ్, వెంకటరమణ, సుబ్రి, బాలరాజు, అవినాష్, శంకరాచలం, ఆదిల్, సురేష్, నవీన్, తహశీల్దార్ బాబు, ఎంపిడిఒ ఈశ్వరన్, వైద్యులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఎమ్మెల్యేచే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**యర్రావారిపాలెం, ఆగస్టు 31 ప్రభాతవార్త** మామూలుగా నెల మొదటి తారీఖున ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను ఈసారి ఒక రోజుముందుగానే రాష్ట్ర ప్రభుత్వం శనివారం పంపిణీచేసింది. సెప్టెంబరు 1వ తేదీ ఇవ్వవలసి ఉండగా ఆదివారం రావడంతో లబ్దిదారులకు ఒక రోజు ముందుగానే వాటిని అందజేసినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని తెలిపారు. యర్రావారిపాలెం మండలంలోని మేదరపల్లె గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కక్ష పూరిత రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని అందరు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అమరనాద్, ఎమ్మార్వో పరమేశ్వర్, మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ, ఉపాధ్యక్షుడు హరిచంద్ర, జనరల్ సెక్రటరీ మహేష్‌నాయుడు, పార్లమెంటు కార్యదర్శి మధు, యూత్ ప్రెసిడెంట్ నిరంజన్, రైతు అద్యక్షుడు రమణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్, చిత్తూరు పార్లమెంట్ కన్వీనర్ మల్లూరి రవి, మహిళా అధ్యక్షులు లక్ష్మీదేవి, శివ రాణి, అమరనాదరెడ్డి, సుధాకర్‌నాయక్, అద్యక్షుడు నాగరాజ, రైతు కార్యదర్శి ప్రసాద్‌నాయుడు, చిన్నపరెడ్డి, జగదీష్, అశోక్, కేశవులనాయుడు, విజయకుమార్‌రెడ్డి, యశ్వంత్, యనుములనాగార్జున,జైపాల్‌నాయుడు, జీవన్ నాయుడు, మనోహర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దేవతలకు మాంగల్యాల వితరణ



**సదుం, ఆగస్టు 31 ప్రభాతవార్త** సదుంలోని గార్గేయ నది ఒడ్డున వెలసిన శ్రీ వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి వారి ఆలయంలో శనివారం పలు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. త్రయోదశి కావడంతో ఆలయంలోని శనీశ్వరునికి పలువురు తైలాభిషేకం చేశారు. అదేవిధంగా ఆలయంలోని వళ్లీ, దేవసేన, పార్వతీ దేవి అమ్మవార్లకు పాకాలకు చెందిన మౌళి, హైమ దంపతులు బంగారు మాంగల్యా లను వితరణగాఅందజేశారు.అర్చకులు వెంకటరమణ శర్మ తీర్థప్రసాదా లు,స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు.

## సోమల ప్రాథమిక వైద్యశాలలో దంత వైద్య సేవలు



**సోమల, ఆగస్టు 31, ప్రభాతవార్త** సోమల ప్రభుత్వ ప్రాథమిక వైద్య శాలలో ఇక నుంచి ప్రతి శనివారం దంత వైద్యులు అందుబాటులో ఉంటారని వైద్యాధికారులు తెలిపారు. దంత వైద్యుడు డాక్టర్ శ్రీనివాసులు శనివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. దంత వైద్య సేవలను ప్రాథమిక వైద్యశాల పరిధిలో ఉండే ప్రజలు ఉచితంగా వైద్య సేవలో పొందవచ్చు అని వారు తెలిపారు. అలాగే స్త్రీల వైద్య నిపుణులను ప్రభుత్వం నియమించాలని ప్రజలు కోడుతు న్నారు. గత కొన్ని సంవత్సరాలుగా స్త్రీల వైద్య నిపుణులు అవసరమంటూ ప్రజలు అభివృద్ధి కమిటీ ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్న ఇంత వరకు ఆచరణకు నోచుకోలేదు.

## పులివర్తి నాని చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ



**పాకాల, ఆగస్టు 31, ప్రభాతవార్త** పాకాల మండలం పదిపట్లబైలు పంచాయితీలో శనివారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుకను నానీ చేతుల మీదుగా పంపిణీచేశారు. సెప్టెంబర్ 1వ తేదిన ఆదివారం కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రభుత్వం ముందు రోజు ఆగస్టు 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ 100 శాతం పూర్తి చేయడం జరుగిందన్నారు. ప్రజలు కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మా పెద్దాయన చంద్రబాబు ఒక్క రోజు ముందు పెన్షన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యేకు పలు గ్రామ వివరించారు. పార్టీలకతీతంగా కలిసిమెలిసి గ్రామ అభివృద్ధికి సహకరిం చాలని ఎమ్మెల్యే కోరారు.

## నర్సింగ్ వృత్తి సమాజంలో గౌరవప్రదమైనది

**కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త** సమాజంలో నర్సింగ్ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని బిసిఎస్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. శనివారం కుప్పం కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘన ంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన వారు రోగుల పట్ల ప్రేమానురాగాలతో ప్రవర్తిస్తూ తమ సేవలు అందించాలని సూచించారు. తమ తల్లిదండ్రుల గౌరవాన్ని కాపాడే స్థాయికి ఎదగాలన్నారు. బెంగళూరు ఆర్‌ఆర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ డీన్ డా॥ కె. రాము మాట్లాడుతూ నర్సుల సేవలు అమూల్యమైనవన్నారు. అనంతరం విద్యార్థినులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు ప్రదానం చేశారు. కార్యక్రమాల్లో కాలేజ్ వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్, ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్, సిఇఒ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విమల, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## సూళ్లూరుపేటలో పింఛన్లు పంపిణీ



**సూళ్లూరుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త** సూళూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం విజయ వంతంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని సాయినగర్‌లో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో పింఛన్లను అందజేశారు.అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో, పంచాయతీల పరిధిలో ఆయా గ్రామస్థాయి నాయకులు పింఛన్ల పంపిణీ పాల్గొన్నారు.

## డక్కిలిలో దుకాణాలకు వేలం పాట



**డక్కిలి, ఆగస్టు 31,ప్రభాతవార్త** డక్కిలి గ్రామ పంచాయితీకి చెందిన 5 దుకాణాల వేలం పాటలు శనివారం జరిగాయి. ఈ వేలం పాటలు ఈఓపీఆర్డీ అల్లాభక్షు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈపాటల్లో పలువురు పాల్గొని దుకాణాలు పాడుకున్నారు. దుకాణం వేలంపాటలో సుమారు 20మందికి పైగా ధరావత్తు చెల్లించి దుకాణాలు పాడుకున్నారు. ఒక ఏడాది పాటు వారికి హక్కు ఉంటుందని అధికారులు తెలిపారు.సర్పంచ్ శనగా వేమక్క, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో అందరూ చెట్లు నాటాలి

డక్కిలి, ఆగస్టు 31 ప్రభాతవార్తః

పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ చెట్లు పెంచాలని డక్కిలి ఎంఈఓ జగదీష్‌బాబు తెలిపారు.శనివారం మండలంలోని కందలవారిపల్లి గ్రామంలో వారం రోజులు పాటు జరగనున్న వనమహోత్సవం కార్యక్రమంలో ఆయన స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళకుమారి ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో పలు రకాల మొక్కలను నాటారు. జగదీష్‌బాబు మాట్లాడుతూ చెట్లను పెంచడం వల్ల కాలుష్యం నివారించుకోవచ్చుని,మానవ మనుగడకు చెట్లు ఆధారమని వివరించారు.ప్రధానోపాధ్యాయురాలు సరళకుమారి మాట్లాడుతూ తాను ఎక్కడ విధులు నిర్వహించినా పాఠశాల ఆవరణం అంతా చెట్లు పెంచేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఉపాధ్యాయురాలు రత్నప్రభ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ

### – ఆనందంలో లబ్ధిదారులు



**చిట్టమూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త** చిట్టమూరు మండలంలో చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ శనివారం ఉదయం 9 గంటలకే 90 శాతానికి పైగా జరిగింది. ఎంపిడిఓ షాలెట్ సూచనల మేరకు ఆయా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఉదయం 5.30 గంటల నుంచి సచివాలయ సిబ్బంది తమ తమ లాగిన్లలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సూచనలతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు.. ఇలా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే పింఛన్ అందించారు. అటు ప్రజలను, ఇటు ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలాగా సాకులు చెప్పే ప్రభుత్వం కాదని, మాటమీద నిలబడి పనిచేసి చూపించే ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఈశ్వరవాక దళిత నాయకులు నాగార్జున తెలిపారు. ఒక్కరోజులోనే లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్ద పింఛన్ అందించి వారి కళ్లల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌కు పింఛన్‌దారులు ధన్యవాదాలు తెలియజేశారు.

## వినాయక ఉత్సవాలకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా అనుమతులు

### – తడ ఎస్ఐ కొండప్పనాయుడు

***తడ, ఆగస్టు 31 ప్రభాతవార్త*** తడ మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులు రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన సరికొత్త ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా అనుమతులు పొందాలని ఎస్ఐ కొండప్పనాయుడు తెలిపారు. అనుమతులు కోసం అధికారుల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించిందన్నారు. వెబ్‌సైట్ లింక్ ద్వారా వారి వివరాలను రిజిస్టర్ చేసుకొని వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవచ్చని కొండప్పనాయుడు చెప్పారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**తడ, ఆగస్టు 31 ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం శనివారం తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంచిపెట్టింది. కొన్ని గ్రామాల్లో సచివాలయ సిబ్బంది వెళ్లి లబ్ధిదారులను మేల్కొలిపారు. మండల పరిధిలో ఎంపిడిఓ ఎన్.విజయకుమార్, పంచాయతీ కార్యదర్శులు కలిసి సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ చేశారు. కొన్నిచోట్ల ఉదయం గంటలకే పంపిణీపూర్తి చేశారు. నెలాఖరునే పింఛన్లు ఇంటికి రావడంతో లబ్ధిదారులు ఉత్సాహపడ్డారు.

## టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

### ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



***గూడూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త*** ఎన్నికల క్రమంగా ఇచ్చిన హామీ మేరకు గెలిచిన నెలలోనే పెన్షన్లను పెంచి అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని 24వ వార్డులో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. స్థానికులు వీధిలైట్లు శానిటేషన్ పలు సమస్యలను ఎమ్మెల్యేగా వివరించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన నెలలోనే వెయ్యి రూపాయిలు పెన్షన్ పెంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించారని గుర్తు చేశారు.మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు బిల్లు చెంచురామయ్య, ఇజ్రాయిల్, రహీం, గాయం రమణయ్య పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో జనసైనికులు ముందుంటారు

### జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు

చిల్లకూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త



సామాజిక బాధ్యత కలిగిన జనసైనికులు సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందు ఉంటారని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా శనివారం చిల్లకూరు మండలం జనసేన నాయకులు ఆకుల సుధీర్, కొండేటి వెంకటేష్, సోమిశెట్టి మనోజ్‌ల ఆధ్వర్యంలో కలవకొండ గ్రామం క్రీడ ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన చంద్రశేఖర్ మాట్లాడుతూ తలసీమియా చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరమని, సామాజిక బాధ్యత కలిగిన జనసైనికులు స్వచ్ఛందంగా ముందు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పవన్ కళ్యాణ్ సూచనలతో కూటమి ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ప్రతి గ్రామంలో యువత, జనసైనికులు, మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యతను తీసుకోవాలని కోరారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.జనసేన పిఓసి కె. మోహన్, నాయకులు సిహెచ్ సునీల్, కార్తీక్, కుందర్తి నాగార్జున, ఉప్పు సాయి,దారా కుమార్, మహేష్, పాలేటి మధు, కల్లూరు సుబ్రమణ్యం, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తా



***బాలాయపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త*** శాంతి భద్రత తలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎస్ఐ కామినేని గోపి తెలిపారు. బాలాయపల్లి ఎస్ఐగా కామినేని గోపి తెలిపారు. బాలాయపల్లి ఎస్సైగా ఆయన బాధ్యతలు చేపట్టారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక చవితి ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.

## మొక్కలు నాటిన జనసేన నాయకులు

బాలాయపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకలలో భాగంగా మండల అధ్యక్షుడు పగడాల వెంకటరమణ ఆధ్వర్యంలో జడ్పి హైస్కూల్ నందు క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర నినాదంతో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం చేసారు.నియోజకవర్గ సీనియర్ నాయకులు తోట కృష్ణయ్య, టౌన్ అధ్యక్షులు రామారావు అనిల్, జిల్లా కార్యదర్శి అరవ రాజేష్, రాధమ్మ, మండల అధికారులు ఎంపిడివో వినీల్ కుమార్, ఎంఈఓ బిరం ప్రదీప్, హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటడం జరిగింది. రాపూర్ మండల నాయకులు రాజేష్, కస్తూరి, నివాస్, బాలాయపల్లి మండల నాయకులు వేమూరి వెంకటేష్, గురునాథం, చిన్న రాయుడు, ఉప్పు శేఖర్, పోలేపల్లి శ్రీను, రామచంద్ర, సుమన్, గోపాల్, గురుస్వామి, రేవంత్, చంద్ర, చందు, రూపేష్, వినోద్, భాను, సాయి, అజంతా, జనసైనికులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వెంకటగిరి, ఆగస్టు 31, ప్రభాతవార్త** 31వ తేది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం అనేది చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం మూడవ వార్డు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఒకటో తేదీ సెలవు రావడంతో పేదల ఇబ్బంది పడకూడదని 31వ తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పెన్షన్లు ఎప్పుడు ఇస్తారు. తెలియని పరిస్థితిలో పేదలు ఇబ్బంది పడినట్లు తెలిపారు. పెన్షన్ పెంచిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వం దేనని తెలిపారు. గ్రామ శక్తి పోలేరమ్మ జాతర 25, 26 తేదీల్లో జరుగుతున్నందున కోటి పది లక్షల రూపాయలు నిధులు సిఎం చంద్రబాబు నాయుడు మంజూరు చేసినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్ర పండుగ చేసిందే గాని ఎలాంటి నిధులు ఇవ్వలేదని తెలిపారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడులను కలిసి అభివృద్ధి పనులకు నిధులు అడిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అబ్దుల్ నజీర్, మాజీ ఏఎంసి చైర్మన్, రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, మాజీ మున్సిపల్‌వైస్‌చైర్మన్ బిరం రాజేశ్వరరావు, నాయకులు సత్యనారాయణ, ఆనంద్, సుధాకర్ పాల్గొన్నారు.

## మండలంలో పెన్షన్లు పంపిణీ పూర్తి

**బాలాయపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త** మండలంలో పెన్షన్‌ల పంపిణీ పూర్తయినట్లు ఎంపిడివో వినీల్ కుమార్ తెలిపారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ పంపిణీ చేయించినట్లు చెప్పారు. మండలంలో 5321 మంది పెన్షన్ దారులు ఉన్నారని మొత్తం 2 కోట్ల 27 లక్షల 92 వేల రూపాయిలు పంపిణీ చేసినట్లు వివరించారు. ఒకటవ తేదీ సెలవు కావడంతో కలెక్టర్ ఆదేశం మేరకు 31వ తేదీ పంపిణీ చేసినట్లు తెలిపారు.

## వివాదాస్పద భూముల విషయం కలెక్టర్ దృష్టికి:తహసిల్దార్

**దొరవారిసత్రం ఆగస్టు 31 ప్రభాతవార్త :** దొరవారిసత్రం మండలంలోని భూదూరు గ్రామసమీపంలో ఉన్న వివాదాస్పద భూముల విషయమై శనివారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శైలాకుమారి ఆధ్వర్యంలో రెవెన్యూకోర్టు నిర్వహించారు.భూదూరు గ్రామంలోని సర్వేనెంబరు 44నుండి 59వరకు ఉన్న వివాదాస్పద భూములకు సంబంధించి ఇరువర్గాల రైతుల నుండి పూర్తివివరాలు తెలుసుకొన్నారు.వివాదాస్పద భూముల విషయం జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిప్యూటి తహసిల్దార్ గోపిరెడ్డి,విఆర్ఓ మురళీధర్,గుత్త రవినాయుడు,రైతులు ఉన్నారు.

## బాలయ్య బొమ్మపడితే అభిమానులకు పండగ

తడ/సూళ్లూరుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త



తెలుగు సినీ అగ్రకథానాయకుల్లో ఒకరైన నందమూరి బాలకృష్ణకు తడ, సూళ్లూరుపేట ప్రాంతాల్లో వీరాభిమానులు దండిగా ఉన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత ఆయన అభిమానులలో ఎక్కువ మంది బాలకృష్ణ బాట నడిచారు. ఇప్పటికీ వయస్సు పెరిగిన అభిమానులు బాలయ్య అంటే పడిచచ్చేలా ఆయన సినిమాల విజయంలోనూ కీలకపాత్ర పోషి స్తారు. అందులో తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఉన్నారు. నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ పేరిట అభిమానులు పలు సందర్భాలలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. బాలయ్య పుట్టినరోజున పేదలకు అన్నదానం చేస్తుంటారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బాలయ్య సూళ్లూరుపేటకు వచ్చినప్పుడు ఇక్కడి అభిమాన సంఘాల నాయకులకు ప్రాధాన్యత ఇచ్చారు. ఎన్నికల్లో విశేషంగా ప్రచారం చేసి పట్టణంలోనే 10వేలకు పైగా ఆధిక్యత రావడానికి తమవంతు పాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ మండల ఉపాధ్యక్షుడు వాకిచర్ల రమేష్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పచ్చవ మాధవ నాయుడుతో పాటు చరణ్, రమణయ్య, నాగరాజు, జయకాంత్, సత్యం, ఈశ్వర్, శివ, హరికృష్ణ.. ఇంకా ఎంతోమంది అభిమానులు ఆదివారం జరిగే నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినిమా పండుగ సందర్భంగా కొన్ని కార్యక్రమాలు చేయడానికి ఉత్సాహపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే సూళ్లూరుపేట వంటి సి గ్రేడ్ ఏరియాలో మూడు శత దినోత్సవాలు, 15 అర్ధ శతదినోత్సవాలు, ఒక రజతోత్సవం జరుపుకున్న ఏకైక హీరోగా నందమూరి బాలకృష్ణ రికార్డులుసాధించినవిషయాన్నిఅభిమానులు గుర్తుచేసుకుంటున్నారు.

## వాకాడు ఇన్చార్జ్ ఎంపిడివోగా మనోహర్ గౌడ్

**వాకాడు, ఆగస్టు 31, ప్రభాతవార్త** వాకాడు మండల ఎంపిడివో వెంకటేశ్వర రావు శనివారం పదవీ విరమణ చేయడంతో చిట్టమూరు ఎంపిడివోగా పనిచేస్తున్న మనోహర్ గౌడ్ వాకాడు ఇంచార్జ్ ఎంపిడిఓగా పదవి బాధ్యతలు చేపట్టారు. పదవి చేపట్టిన ఎంపిడివోకి వాకాడు మండల పరిషత్ సిబ్బంది అభినందనలు తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో మనోహర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధన ప్రకారం రెగ్యులర్ ఎంపిడివో వచ్చేదాకా తనకు ఇన్చార్జిగా నియమించారని అన్నారు.

## వృద్ధులకు పింఛన్లు అందజేత

**వాకాడు, ఆగస్టు 31, ప్రభాతవార్త** వాకాడు మండలం కొండూరు పంచాయితీ పరిధిలోని శనివారం టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూధన్ రెడ్డి చేతుల మీదుగా ఎన్టీఆర్ పెన్షన్లు వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా మధు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటో తేది ఆదివారం కావడంతో 31వ తేది వృద్ధులకు దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

# ముఖ్య కూడళ్ళల్లో సిసి కెమెరాలు తప్పనిసరి

## - కొత్త చట్టాలపై ప్రజలందరికీ అవగాహన- నేరసమీక్షలో ఎస్పీ



చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:
ప్రతి గ్రామంలో ముఖ్యమైన కూడళ్ళు, అపార్ట్‌మెంట్లు వంటి ప్రదేశాల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఎస్పీ మణికంత చందోలు స్పష్టం చేశారు. జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఎస్పీ మణికంత చందోలు జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఎర్రచందనం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణా నేరస్తులపై ఉక్కుపాదం మోపాలన్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని, రోడ్డు ప్రమాదాల కట్టడికి మెరుగైన చర్యలు చేపట్టాలని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ సమా వేశంలో మూడు సబ్ డివిజన్ల పోలీసు అధికారులు, ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

# నిత్యాన్నదాన పథకానికి బియ్యం, కూరగాయలు వితరణ

కాణిపాకం, ఆగస్టు 31 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం అమలవుతున్న నిత్యాన్నదాన పథకంకు భక్తులు శనివారం బియ్యం, కూరగాయలు, సరుకులను విరాళంగా అంద జేశారు. ఈమేరకు తవణంపల్లె మండలం మైనగుండ్లపల్లెకు చెందిన దాత అంజిరెడ్డి బృందం నిత్యాన్న దాన పథకానికి కావలసిన బియ్యం 200 బస్తాలు(25 కిలోలు) వివిధ రకాల కూరగాయలను, సరుకులను ఆలయానికి విరాళంగా అంద జేశారు. వీటిని ఆలయ ఈఓ కె.వాణికి అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేకదర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ స్టోర్ ఇన్‌చార్జి బాలాజినాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్‌నాయుడు దాతలు పాల్గొన్నారు.

# చుడా వైస్ ఛైర్మన్ విశ్వనాథ్ బదిలీ



చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:
చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ వైస్ ఛైర్మన్ విశ్వనాథ్ పదోన్నతిపై బదిలీ అయ్యారు. ప్రభుత్వం ఆయనను అనంతపురం మున్సిపల్ రీజినల్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ చుడా వైస్ ఛైర్మన్ స్థానం నుండి బదిలీ చేసింది. ఇది వరకు చిత్తూరు మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వర్తించిన విశ్వనాథ్ చిత్తూరు నగర అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. అనంతరం ప్రభుత్వం ఆయనను చుడా వైస్ ఛైర్మన్‌గా నియమించింది. అక్కడ సైతం అందరి మన్ననలు పొందిన విశ్వనాథ్ బదిలీపై అనంతపురం మున్సిపల్ ఆర్డీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ బదిలీ



## నూతన కమీషనర్‌గా నరసింహప్రసాద్ నియామకం



చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:
చిత్తూరు నగర పాలకసంస్థ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జె.అరుణ బదిలీ అయ్యారు. ఆమె మాతృసంస్థ పంచాయతీరాజ్ శాఖకు ఆమెను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా ప్రస్తుతం పుంగనూరు మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రెండు రోజుల్లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా నరసింహప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

# అసిస్టెంట్ కమీషనర్‌గా అవినేని ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



చిత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త:
చిత్తూరు మున్సిపల్ సహాయ కమీసనర్‌గా అవినేని ప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు నగరపాలకసంస్థ టౌన్ ప్లానింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అవినేని ప్రసాద్‌ను బదిల్లో భాగంగా చిత్తూరు అసిస్టెంట్ కమీష నర్‌గా నియమించింది. ఈ మేరకు శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అసిస్టెంట్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అవినేని ప్రసాద్‌ను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.

# కన్నుల పండువగా వెంకటేశ్వరస్వామి వారి కల్యాణం



సదుం.ఆగస్టు31 ప్రభాతవార్త
సదుంలోని కొత్తపల్లెలో శ్రీ పాద క్షేత్రంలో వెలసిన శ్రీవెంకటే శ్వరస్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారికి కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకానంతరం విశేషంగా అలంకరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఆలయ ఆవరణలో శ్రీదేవి భూదేవిసమేత వెంకటేశ్వరస్వామి వారి కల్యానం కన్నుల పండవగా అర్చకులు జరిపించారు. అదేవిధంగా ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను సదుం కొత్తపల్లె, భట్టువారిపల్లె, పుట్టావారిపల్లెలో ఊరేగించారు.

# తిరుచ్చి వాహనంపై "శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు"



చంద్రగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త:
శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్ నర్రా మునిచెంగల్రాయులు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ అర్చకులు కె.భాస్కర స్వామి, అధ్యాపక గోపాల్ భట్టాచార్య సంతాన కృష్ణన్, పరిచారికలు డాక్టర్ లక్ష్మి రాజేష్, నాళ్ళురి విష్ణుమూర్తి, జమేదర్ జలెందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి నారాయణను కలిసిన నాయుడుపేట టీడీపీ నేతలు

నాయుడుపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త



రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణను శనివారం నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ రఫీ, టీడీపీ నేత నెలవల రాజేష్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని మంత్రి నారాయణ నివాసంలో కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. నాయుడుపేట మున్సిపల్ పరిధిలో పలు సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసు కొచ్చా రు.

# బాలకృష్ణుడు... బంగారు కృష్ణుడు




## - నవ నవోన్మేషంగా నందమూరి వైభవం- 50 ఏళ్ల సినీ స్వర్ణోత్సవ చరిత్ర
## - ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నందమూరికి హితులు, సన్నిహితులు, అభిమానజనం

పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/తడ

**నం**దమూరి బాలకృష్ణ... ప్రస్తుతం సినీ రాజకీయ రంగాల్లో తిరుగులేని నాయకుడు. తెలుగువారి ఆరాధ్యదైవం. నటరత్న నందమూరి తారకరామారావు సినీ, రాజకీయ వారసుడు బాలకృష్ణ సినిమా రంగంలోకి ప్రవేశించి తొలి సినిమా 'తాతమ్మ కల' విడుదలై సరిగ్గా 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయాన తెలుగువారు ఆయనను ఘనంగా సన్మానిస్తున్నారు. ఇది కేవలం అభిమానుల పండుగ మాత్రమే కాకుండా సినీ, రాజకీయ, వ్యాపార దిగ్గజాల నడుమ జరుగుతోంది. ప్రస్తుతం ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో ఈ బాలకృష్ణ పండుగకు బాగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ ఎవరూ చూడని వైభవాన్ని అనుభవిస్తున్నారు. తన తండ్రి స్థాపించిన తెలుగుదేశం పార్టీలో కీలకనేతగా వ్యవహరిస్తున్నారు. హిందూపురం శాసనస భ్యునిగా ఆయన ఉన్నారు. ఆయన పెద్దల్లుడు నారా లోకేష్ రాష్ట్ర మంత్రిగా ఉండటం కాకుండా వియ్యంకుడు నారా చంద్రబాబు నాయుడు ఏకంగా ముఖ్యమంత్రిగా ఉన్నారు. చిన్నల్లుడు శ్రీభరత్ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొంది విశాఖపట్నం పార్లమెంటు సభ్యునిగా ఉన్నారు. అన్న నందమూరి తారక రామారావు పేరుతో అన్న క్యాంటీన్లు రాష్ట్రమంతా వెలుస్తున్నాయి. మరోవైపు బాలకృష్ణ తల్లి బసవతారకం పేరుతో అత్యాధునిక క్యాన్సర్ వైద్యశాలను బాలకృష్ణ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతానికి హైదరాబాద్‌లో ఉన్న ఈ ఆసుపత్రి శాఖను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నెలకొల్పే ప్రయత్నాలు చేస్తున్నారు. బాలకృష్ణ సతీమణి వసుంధరాదేవి హిందూపురంలో ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారు. ఆయన పెద్ద కుమార్తె బ్రాహ్మణి ప్రముఖ హెరిటేజ్ సంస్థను నిర్వహిస్తున్నారు. నందమూరి బాలకృష్ణ సోదరి దగ్గుబాటి పురంధేశ్వరి కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకురాలిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. ఇదంతా ఇలా ఉంటే బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ తారకరామతేజను త్వరలోనే హీరోగా అరంగేట్రం చేయించనున్నారు. ఇప్పటికే బాలకృష్ణ సోదరుడు హరికృష్ణ కుమారులు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్‌లు సినీ హీరోలుగా స్థిరపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ పాన్‌ఇండియా స్టార్‌గా వెలుగొందుతుంటే కళ్యాణ్‌రామ్ టాలీవుడ్‌లో హీరో, నిర్మాతగా ప్రసిద్ధిచెందారు. దివంగత జానకిరామ్ కుమారుడు కూడా ఇటీవలే సినీ అరంగేట్రం చేశారు. బాలకృష్ణకు సినీ జీవితంలో 50 ఏళ్లు నిండి, నిజ జీవితంలో 64 ఏళ్లు నిండిన సమయాన ఇటువంటి వైభవం ఆయన కళ్లముందు కదలాడుతోంది.

### ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నందమూరికి ఎంతో గుర్తింపు

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నందమూరి బాలకృష్ణకు మొదటి నుంచి అభిమానులు ఎక్కువ. ఆయన తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకొని తన నటనతో కూడా మెప్పించి అభిమానులను సొంతం చేసుకున్నారు. రాయలసీమలోనూ నందమూరికి ఎక్కువ సంఖ్యలో అభిమానులు ఉన్నారు. లెజెండ్ అనే సినిమా ఏకంగా వెయ్యిన్ని 116 రోజులు ప్రదర్శించబడింది. బాలకృష్ణ సాధించిన ఇండస్ట్రీ రికార్డులకు రాయలసీమ ఫ్యాక్షన్ సినిమాలు దారిచూపించాయి. ఇక నందమూరి బాలకృష్ణకు నిర్మాత, దర్శకులు కూడా ఉమ్మడి నెల్లూరు జిల్లా వారు అతి ముఖ్యులు. వీరిలో ఎస్.గోపాల్‌రెడ్డి ప్రముఖుడు. గోపాల్‌రెడ్డి మొదటి నుంచి బాలకృష్ణతో పలు విజయవంతమైన సినిమాలు రూపొందించారు. తండ్రి ఎన్టీఆర్‌తో కాకుండా సోలో హీరోగా నటించిన బాలకృష్ణ తొలి శత దినోత్సవ చిత్రం 'మంగమ్మగారి మనవడు' సినిమాకు ఆయనే నిర్మాత. ఆ చిత్రంలోని బాలకృష్ణ పాత్రకు మధ్యలో ఒక పాటలో ఆయన వేసిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు కాస్ట్యూమ్స్‌కు అభిమానులు హోరెత్తిపోయారు. ఏకంగా మూడు స్వర్ణోత్సవ చిత్రాలు అందించిన నిర్మాత భార్గవ్ ఆర్ట్స్ అధినేత గోపాల్‌రెడ్డి. మంగమ్మగారి మనవడు, ముద్దులకృష్ణయ్య, ముద్దుల మామయ్య సినిమాలు స్వర్ణోత్సవాలు జరుపుకున్నాయి. ఇందులో ముద్దుల మామయ్య ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. కర్ణాటకలోనూ శత దినోత్సవం జరుపుకుంది. ఈ మూడు చిత్రాలతో పాటు ఎస్.గోపాల్‌రెడ్డి మువ్వ గోపాలుడు, ముద్దుల మేనల్లుడు, మాతో పెట్టుకోకు చిత్రాలు కూడా నిర్మించారు. అయితే ఎంతో భారీ పెట్టుబడితో గోపాల్‌రెడ్డి బాలకృష్ణతో నిర్మించతలపెట్టిన విక్రమసింహభూపతి అనే ఒక జానపద చిత్రం షూటింగ్ మధ్య దశలోనే నిలిచిపోయింది. అనంతరం ఆ చిత్రం ఇప్పటికీ పూర్తి చేయలేకపోయారు. 2001లోనే మొదలైన ఈ సినిమా అప్పట్లోనే విడుదలై ఉంటే మరో బాహుబలి అయి ఉండేదని ఇప్పటికీ సినీ పండితులు అంటుంటారు. దురదృష్టవశాత్తు ప్రస్తుతం ఆ చిత్ర నిర్మాత, దర్శకులు ఎస్.గోపాల్‌రెడ్డి, కోడిరామకృష్ణలు మన మధ్య లేరు. ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఎ.కోదండరామిరెడ్డి బాలకృష్ణ సినీ చరిత్రలో కీలక దర్శకునిగా ఉన్నారు. ఆయన ఏకంగా 13 సినిమాలను బాలకృష్ణతో రూపొందించారు.



అన్న తర్వాత అన్ని రకాల జోనర్ల చిత్రాల్లో...

అన్న నందమూరి తారక రామారావు తర్వాత తెలుగు చలనచిత్ర రంగంలో అన్ని జోనర్లలో నటించిన ఘనత ఆయన కుమారుడు బాలయ్యదే. పౌరాణిక, జానపద, చారిత్రాత్మక, సాంఘిక చిత్రాలతో పాటు సైన్స్ ఫిక్షన్, బయోపిక్ చిత్రాల్లోను బాలకృష్ణ నటించారు. తండ్రి ఎన్టీఆర్‌తో కలిసి దానవీరసూర కర్ణ, శ్రీమద్విరాటపర్వం చిత్రాల్లో అభిమన్యునిగాను, శ్రీతిరుపతి వెంకటేశ్వర కల్యాణంలో నారదునిగాను, బ్రహ్మర్షి విశ్వామిత్రలో హరిశ్చంద్రుడు, దుష్యంతుడుగాను ఆయన నటించారు. తండ్రి లేకుండా శ్రీకృష్ణార్జున విజయంలో శ్రీకృష్ణుడు, అర్జునుడుగాను, పాండురంగడులో పుండరీకుడు, శ్రీకృష్ణుడుగాను, శ్రీరామరాజ్యంలో శ్రీరామునిగాను ఆయన పౌరాణిక పాత్రల్లో మెప్పించారు. భైరవద్వీపం సినిమాలో జానపద కథానాయకునిగా ఘన విజయం సాధించారు. వేములవాడ భీమకవి, అక్బర్ సలీమ్ అనార్కలిలో సలీమ్‌గా, గౌతమీపుత్ర శాతకర్ణిలో శాతకర్ణిగా చారిత్రక పాత్రలు చేసి మెప్పించారు. ఇక ఆదిత్య 369లో కాలయంత్రంతో వెనక్కి వెళ్లే సైన్స్ ఫిక్షన్ సినిమా చేసి అందులో శ్రీకృష్ణదేవరాయలు పాత్రను అద్భుతంగా నటించగలిగారు. అలాగే తండ్రి ఎన్టీఆర్ బయోపిక్ సినిమాలు ఎన్టీఆర్ కథానాయకుడు, ఎన్టీఆర్ మహానాయకుడు అనే రెండు విభాగాలుగా తీసి అందులో ఎన్టీఆర్ ధరించిన విభిన్న పాత్రలు పోషించడం కాకుండా రాజకీయ నాయకునిగాను తండ్రి పాత్రలోనే నటించారు.

# వకుళమాతకు పట్టువస్త్రాలు

తిరుపతిటౌన్, ఆగస్ట్ 31ప్రభాతవార్త:



తిరుపతికి సమీపంలోని పేరూరు బండపైవెలసిన వకుళమాత అమ్మవారికి బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథరెడ్డి, ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప స్వామి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రావణమాసంలో చివరిశని వారం వకుళమాతకు పట్టువస్త్రాలు సమర్పించడం ఆన వాయితీ. ఈ విధానాన్ని కొనసాగిస్తూ శనివారం బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, ప్రతాప్‌స్వామి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, చెంగారెడ్డి, వాసు, మురళి, ఫణిభూషణ్‌రెడ్డి, కల్యాణి, వసంత, జయలక్ష్మితో కలసి అమ్మవారికి పట్టువస్త్రాలు, పండ్లు, పూలు, పసుపుకుంకుమ, గాజులు సారెగా తీసుకెళ్లి భక్తితో సమర్పించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టివిగ్రహాలను పూజిద్దాం



## -వరసిద్దివినాయక కమిటీ

తిరుపతి, ఆగస్ట్ 31ప్రభాతవార్త:
యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం తిరుపతి నగరంలో పర్యావరణ పరిరక్షణకు వినాయకుని మట్టివిగ్రహాలను పూజిద్దామని వరసిద్దివినాయక కమిటీ తరపున ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినానికి ముందు తిరుపతిలో పలుచోట్ల ఏర్పాటుకానున్న మండపాల నిర్వ హణ, కమిటీలకు సూచనలు చేసేం దుకు అవసరమైన కార్యాలయాన్ని తుడ మైదానంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని ఎంఎల్ఏ శ్రీనివాసులు, వరసిద్దివినాయక కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, గుండాలగోపీనాథరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, నవీన్‌కుమార్‌రెడ్డి, ఎస్వీఎం శ్రీదర్, ఊకా విజయకుమార్, మురళీ, వరప్రసాద్ తదితరులతో కలసి ప్రారంభించారు. తిరుపతిలో వినాయకచవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో భక్తితో జరుపుకోవాలని కోరారు.

# ఘనంగా శ్రీకృష్ణుడి విగ్రహం ఊరేగింపు



కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త
శ్రీకృష్ణాష్టమి సందర్భంగా స్థానిక ప్యాలస్ రోడ్‌లో ప్రతిష్టించిన శ్రీ కృష్ణభగవానుడి విగ్రహాన్ని శనివారం ఘనంగా ఊరేగించారు. కడ పి.డి. వికాస్ మర్మత్ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి విగ్రహాన్ని ప్యాలస్‌రోడ్, పా తపేట, రాధాకృష్ణ రోడ్ తదితర ప్రాంతాల్లో ఊరేగించారు. సాయంత్రం వేదిక వద్ద చేపట్టిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందూజ్ఞానవేదిక అధ్యక్షుడు కృష్ణ, ప్రకాష్, కుమార్, కృష్ణన్నలు పాల్గొన్నారు.

# విజ్ఞాన కేంద్రంలో ఉత్తరప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి

రేణిగుంట, ఆగస్టు 31 ప్రభాతవార్త: రేణిగుంట మండలం రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఉత్తరప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి సూర్య ప్రతాప్ సాహి సందర్శించారు. ముందుగా ఆయన ఆచార్య ఎన్‌జీ రంగా విగ్రహానికి నివాళులర్పించి ఆచార్యరంగా రైతు సంక్షేమం కోసం చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి గుర్తు చేసుకొన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా. ఎస్.శ్రీనివాసులు గత 30 సంవత్సరాలుగా రాస్ కేవీకే రైతులు, రైతు మహిళలు, గ్రామీణ యువత, రైతుల కోసం చేపట్టిన వివిధ కార్యక్రమాలు వాటి సత్ఫలితాలను వివరించారు. శాస్త్రవేత్తలు ప్రస్తుతంసాగులో ఉన్న వివిధ పంటల్లో చేపడుతున్న ప్రదర్శనా క్షేత్రాలు, విస్తరణ కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలను విసిదీకరించారు.

# పెన్షన్లు పెంపు ఘనత టిడిపికే దక్కుతుంది

## గంజి మాధవయ్య

పుత్తూరు, ఆగస్టు 31 ప్రభాతవార్త :



పెన్షన్‌ల పంపిణీలో తెలుగదేశం పార్టీ చిత్తశుద్దితో వ్యవహరిస్తోందని తెలుగుదేశంపార్టీ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు, పుత్తూరు మాజీ ఎంపిపి గంజి మాధవయ్య అన్నారు. శనివారం తడుకు హరిజనవాడలో ఆయన వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాల్లో మొదటిదైన పెన్షన్‌ల పెంపు, పంపిణీని సక్రమంగా నిర్వహించి ఎన్నికల హామీని నిలబెట్టుకుందన్నారు. నెలలో మొదటి రోజు సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తడుకు సర్పంచ్ బొబ్బిలి వెంకటేష్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లకు విలువ ఇవ్వండి

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ధ్వజం

నగరి, ఆగస్టు 31 ప్రభాతవార్త:
కౌన్సిలర్లకు విలువ నివ్వడం లేదని వారికి తెలియకుండా పనులు చేపడుతున్నారని మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్‌సమావేశపు హాలులో మున్సిపల్‌చైర్మన్ పీజీ నీలమేఘం అధ్యక్షతన కమిషనర్ మంజునాథ్ గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆదేశానుసారం అజెండాను మున్సిపల్ అధికారులు కౌన్సిల్‌కు చదివి వినిపించారు. అజెండాలో అన్నా క్యాంటిన్ మరమ్మతులకు రూ.4.35 లక్షలు అవుతుందని సదరు ఖర్చును గ్రాంటు నుంచి కాని, సాధారణ నిధుల నుంచి కాని ఖర్చు చేయుటకు, మున్సిపల్‌పరిధిలో పారిశుధ్య పనులకు మంజూరైన గ్రాంటు రూ.42 లక్షల్లో సుమారు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులకు కౌన్సిల్ అనుమతి కోరుతున్నట్లు పొందుపరచారు. దీనిపై కౌన్సిలర్ దయానిధి మాట్లాడుతూ అన్న క్యాంటిన్ మరమ్మతులకు సంబంధిత పనులు ఇప్పటికే పూర్తయిందని, పారిశుధ్య పనులు కూడా జరిగిపోయిందని ఆ పనులకు కౌన్సిల్ అనుమతి కోరడమేంటన్నారు. ఏ పనులు చేస్తున్నారో చెప్పడానికి కూడా కౌన్సిలర్లు పనికారార అని ప్రశ్నించారు. అంతా చేసి అజెండాలో పెట్టిస్తే కౌన్సిలర్లు ఎందుకు ఉండేదన్నారు. తాము అన్న క్యాంటీన్ పనులకో, పారిశుధ్య పనులకో వ్యతిరేకులు కాదని, దానికి అడ్డుపడమని కౌన్సిలర్ల సమ్మతితోనే చేయాలని కోరుతున్నామని, కౌన్సిలర్లకు విలువను ఇవ్వాలని అడుగుతున్నామంతే అన్నారు. దీనికి కమిషనర్ వివరణ ఇస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే క్యాంటిన్ పనులు త్వరితగతిన చేపట్టడం జరిగిందన్నారు. చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాలంలో మురుగు సమస్య ఎదురు కాకూడదనే పారిశుధ్య పనులు ముందస్తుగానే చేపట్టడం జరిగిందన్నారు. కౌన్సిలర్ బీడీ భాస్కర్ మాట్లాడుతూ మున్సిపల్‌కాంప్లెక్స్ నిర్మాణం ప్రారంభించి అర్ధాంతరంగా ఆపేసి ఉన్నారని దానిని పూర్తి చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు వెంకటరత్నం, బాలన్, సీడీపీవో కృష్ణవేణి, హౌసింగ్ ఏఈ భాస్కర్, డీటీ మేఘవర్ణం, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బాలికల్లో ఆత్మరక్షణకై శిక్షణ కల్పించేలా చర్యలు

## - ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, ఆగస్టు 31 ప్రభాతవార్త
సమాజంలో బాలికలు ఊహించని సంఘటనలు ఎదురైతే తమను తాము రక్షించుకునేందుకు ఆత్మరక్షణకోసం వారికి తగు శిక్షణ ఇచ్చేలా సిఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తగు చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం తిరుపతి నగరంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థినులు నేడు విద్యతో పాటు క్రీడలు, ఆత్మరక్షణకై పలు శిక్షణలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మరక్షణ కోసం శారీరక శిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ఇలాంటివి లేకపోవడంతోనే దేశంలో నిర్భయ, కోల్‌కత్తా నగరంలో ఇటీవల జరిగిన దుర్ఘటనలు చోటు చేసుకున్నాయని అభిప్రాయపడ్డారు. సమాజంలో బాలికలు తమను తాము రక్షించుకునేందుకు గాను ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ వంటి శిక్షణ పొందాలని సూచించారు. జిల్లా ఒలంపిక్స్ సంఘం సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జిలా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, ఒలంపిక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్‌ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలకు 1912కు కాల్‌చేయండి

## -ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు

తిరుపతి, ఆగస్ట్ 31ప్రభాతవార్త: తుఫాన్‌కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో సమస్యలుంటే 1912, 18004255333నంబర్‌లకు కాల్‌చేసి తెలియజేయాలని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు కోరారు. వర్షం కురుస్తున్న సమయంలో ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకవద్దని, లైన్లక్రింద నిల్చోవద్దని కోరారు. విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, లైన్లు తెగడం వంటి సంఘటనలు తెలిస్తే సంస్థ వాట్సాప్ 9133331912నంబర్‌కు సమస్యను వాట్సాప్‌చాట్ ద్వారా అధికారులకు తెలపాలని సిఎండి సంతోషరావు కోరారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి వారి కల్యాణం

## బోడే రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో అద్భుతంగా సాగిన ఉత్సవాలు





పుంగనూరు, ఆగస్టు31 ప్రభాతవార్త
కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం పుంగనూరులో శ్రావణ చివరి శనివారం అత్యంత వైభవంగా జరిగింది. భారతీయ చైతన్య యవజన పార్టీ అధ్యక్షుడు బోడేరామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో రాంపల్లె వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభాస్థలిలో కల్యాణోత్సవ కార్యక్రమాలు శనివారం సాయంత్రం నుంచి ప్రారంభమైనాయి. తిరుమల తిరుపతి దేవస్థానములతోపాటు రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల నుంచి వచ్చిన ఆగమోక్తము పండితులు, వివిధ పీఠాల నుంచి వచ్చిన ప్రత్యేక పీఠాధిపతులు ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాలకు ముందు సభాస్థలి వద్ద రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వివిధ కళాకారులచే సంప్రదాయ నృత్యాలు, ప్రముఖులచే ప్రవచనాలు ఆద్యంతము ఆకట్టుకున్నాయి. రామచంద్ర యాదవ్ దంపతుల సారథ్యంలో పుంగనూరు మదనపల్లె,తో పాటు కర్నాటక రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది జంటలు స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నాయి. బోడే రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ లోక కల్యాణం జరగాలని తన తపన అని, లోకంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఆర్థికంగా బాగుండాలనే కోరికతోనే స్వామి వారి కల్యాణోత్సవాన్ని నిర్వహించామన్నారు. తన మార్గం ఎప్పుడు ప్రజల శ్రేయస్సే అని ప్రజల బాగు కోసం వారి సౌకర్యం కోసం పదేళ్ల కిందట తాను ఆరాటం ప్రారంభించి ఎంతో మందికి ప్రత్యేక్షంగా పరోక్షంగా సాయం అందించానన్నారు. ఇదే రీతిలో పుంగనూరు నియోజక వర్గం లో ప్రజలు బాగుపడాలని ,ప్రజలకు బాగు చేయాలనే ప్రయత్నం చేస్తే తననను అడుగడుగునా అడ్డుకున్నారని మొన్నటి వరకు తనను అవస్థలుపాలుచేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి బీసీపై పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీవారి కల్యాణోత్సవంలోపాల్గొన్నారు.